యేసుక్రీస్తు అందరికీ ప్రభువు


CHRISTAVANAADU TELUGU FORTNIGHTLY
CIRCULATED IN ANDHRA PRADESH

APTEL 09294/01/1/2006-\TC

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

విశాఖపట్నం | సంపుటి : 1 | సంచిక : 5 | ఎడిటర్ : **వై. కనకరాజు** | అక్టోబర్ 15-31 | పేజీలు : 8 | వెల : రూ. 5/-



ప్రపంచమంతా విజ్ఞానముతో విలసిల్లుతున్న నేటి దినాలలో దేవుని నమ్మినవారు "కీర్తించునది" ఎవరిని? మన దృష్టిలో కీర్తనీయుడు ఎవరు? అలా పరిశీలన చేస్తూ వ్రాసిన ఈ వ్యాసం మనందరి ఆధ్యాత్మిక మేలుకొరకేయని గ్రహించగలరు.

ఈ విశ్వమంతా ఒక ప్రణాళికలో ఉండి పరిభ్రమిస్తున్నట్లు నేటి విజ్ఞాన

**(2లో...)**

## అసాధ్యాలను సుసాధ్యం చేసిన ఒకే ఒక్కరు ...

# క్రీస్తుయేసు మనసున్న బిషప్ డా॥ జాన్‌పీటర్




**బిషప్ జాన్‌పీటర్ నెలరోజుల వ్యవధిలో జరిపించిన దేవుని కార్యాలు**

**మూడు మందిరాల నిర్మాణం 1. మధురవాడ (విశాఖ) 2. వేపాడ (కొత్తవలస), 3. గాజువాక (విశాఖ)**

**మరియు మూడు రోజులు క్రీస్తు రక్షణ సువార్త కూటములు నిజామాబాద్ (బహిరంగసభలు)**

క్రీస్తునందు సేవకులకు సంపూర్ణ సహకారమందించుటకై దేవుని ఏర్పాటులో ఉన్న అలుపెరుగని ప్రార్థనాపరులు బిషప్ డా॥ కె. జాన్ పీటర్ నెలరోజుల వ్యవధిలో 3 మందిరాలను ప్రతిష్ఠించారు. సేవకులను సంపూర్ణముగా బలపరచి, వారికి క్రీస్తునందు బాధ్యత పెంచిన విధానం ఎందరికో ఆచరణీయం. ఆయన నడిపింపులో యుపిఎఫ్ వారందరును విశ్వాసముగా ప్రభువునందు ఎదుగుచూ అనేకులను ప్రభువునందు నడిపించు విధానం ఎందరికో మార్గదర్శకం కావాలి. వారిని బట్టి అనేక చోట్ల యుపిఎఫ్ మాదిరిగా అందరూ కూడుకొనుట అభినందించదగినది. ఒకే ఒక వ్యక్తి అన్ని తానైయుండి, సహాయమందిస్తూ ఇంతగా సేవచేయగలరా? అని ఎచ్చటైనా, ఎవరైనా ప్రశ్నిస్తే ఆ ప్రశ్నకు జవాబే క్రీస్తుయేసు మనసున్న బిషప్ డా॥ కె.జాన్‌పీటర్, వారు విశాఖ వాసులై యుండుట విశాఖలో గల క్రైస్తవులకెందరికో ఆదరణ. కేవలం విశాఖ వాసులకే దగ్గరను కుందా మనుకుంటే అట్లనుటకు వీలులేదు. ఆయన మనసు ఆయన దగ్గరకొచ్చే

**(8లో...)**


రండి! వినండి! దైవాశీస్సులు పొందండి!!

**ఓఫీర్ మినిస్ట్రీస్ ఉత్తరాంధ్ర శాఖ నిర్వహించు**

**దశమ వార్షికోత్సవ మహాసభలు**


**9వ తేదీ ఉదయం బైబిల్ స్టడీతో ప్రారంభం**

సుబ్బలక్ష్మీ కళ్యాణమండపం, విశాఖపట్నం
తేదీలు : 9,10,11,12 నవంబర్ 2006
సమయం : ప్రతిరోజు ఉ॥ 10గం॥లకు
మరియు సా॥ 6.00 గం॥లకు

ప్రేమతో ఆహ్వానించువారు : పాస్టర్ వేల్పుల సత్యనారాయణ,
ఛైర్మన్ ఓఫీర్ మినిస్ట్రీస్ ఉత్తరాంధ్ర శాఖ, క్వార్టర్ నెం. ఎస్.ఎఫ్.ఎ-223, ఆటోనగర్,
విశాఖ-12, సెల్ : 9948810378, 9440677868

గమనిక : దైవజనులు రంజిత్ ఓఫీర్ గారిచే శాస్త్రీయ సంగీతం వినిపించబడును.

4 రోజుల భోజనవసతి కొరకు రిజిస్ట్రేషన్ ఛార్జి రూ.100/- మాత్రమే




సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరం


(మొదటి పేజీ తరువాయి...)

వేత్తలు తెలియజేశారు. మన కంటికి కనిపించే వస్తువులలో (మనం తయారు చేసినవి) ఏవైనా పరిభ్రమించాలంటే వాటంతట అవే పరిభ్రమించ (తిరగలేవు) లేవు. అలా తిరగాలంటే వాటిని "త్రిప్పేవాడైనా" ఉండాలి. లేక త్రిప్పుటకు కారణమైన శక్తి అయినా వుండాలి. మనం చేసిన వస్తువులు చలించుటకే శక్తి కావల్సివస్తున్నప్పుడు, విశ్వంలో గల నక్షత్ర, గ్రహ సముదాయాలు వాటంతట అవే తిరుగుతున్నాయి అని తలంచుట తప్పుసుమా! విశ్వంలో తిరుగుచున్న వస్తువులు ఎంత పెద్దవో సైన్సు అవగాహన ఉన్నవారందరికిని తెలుసు. నక్షత్ర, గ్రహాలలో అనేకం భూమికంటే అనేక రెట్లు పెద్దవని ఈనాడు శాస్త్రవేత్తలు తెలియజేశారు. మనం నమ్ముతున్నాం. "కీర్తన" అంటేనే ఆధ్యాత్మిక సంబంధం గలది. పాటలు అనేకం ఎందరినో పొగుడుతూ వ్రాసినవి గలవు. కీర్తనలు మాత్రము దేవుని శక్తిని, కార్యములను మహిమను తెలియజేస్తూ మహిమా స్వరూపియైన దేవుని కీర్తించుటకు వ్రాయబడినవై ఉండాలి. అపుడే ఈ కీర్తనలకు అర్థం, పరమార్థం ఉంటుంది. అంతేగానీ ఎవరిని పడితే వారిని కీర్తిస్తూ వ్రాయబడినవి కీర్తనలు కానేరవు. అవి పాటలు అనిపించుకుంటాయి. పాటలనేవి ఎవరిని గూర్చైనా వ్రాయబడవచ్చు. అవి వారి వారి ఇష్టప్రకారం ఎదుటివారిని పొగడుతూ వ్రాస్తారు. కానీ కీర్తనలనేవి కేవలం దేవుని గూర్చి మాత్రమే వ్రాయబడాలి. కీర్తనలకు, పాటలకు ఉన్న తేడా ఇదే. కీర్తించుచూ వ్రాసే కీర్తనలకు ప్రభువైన యేసుక్రీస్తు తగినవారని ఆయన "కీర్తనీయుడని" బైబిలు చదువు వారందరకును సులువుగా అర్థమవుతుంది.

'దేవుడు తప్ప తరతరాలలో కీర్తింపబడునట్లు ఉన్న వారెవరు. ఆయన "ఉన్నవాడు" మనం సంపాదించుకున్నామనుకున్న కీర్తి, ప్రతిష్టలు ఎన్ని తరాలు మనవారు గుర్తించుకుంటారు. అలోచించండి! కొన్ని తరాలు మాత్రమే గుర్తుంచుకుంటారు. అలా కీర్తి ప్రతిష్టలు సంపాదించుకున్నవారు అందరిచే కీర్తించబడుతున్నారా అని ఆలోచిస్తే అందరిచే కీర్తింపబడలేరు. అనేకులు వారిని ద్వేషించేవారుగా కూడా ఉంటారు. జగమెరిగిన సత్యమిది. అందుకారణంచే సాధారణంగా మానవులెవరూ కీర్తనీయులు అనిపించుకొనుట బహుకష్టతరమైన విషయము. అంతటి కష్టతరమైన విషయం మన ప్రభువును రక్షకుడునైన యేసుక్రీస్తు విషయంలో సులభతరమైనట్లు చరిత్రను, బైబిలును తెలిసినవారికి సులువుగా అర్థమవుతుంది. మానవ చరిత్రను వ్రాయాలంటే అయన శకాన్ని బట్టి క్రీస్తుకు పూర్వమని, క్రీస్తునందు అన్ని వ్రాయుట మనకు తెలుసు. ఇట్టి విధమైన కారణముచే చరిత్ర కారులైనను లేక నేటి ప్రపంచంలో ఉన్న వారందరును ఆయన క్రీస్తుశకాన్ని అనుసరించి కాలాన్ని లెక్కించుట వలన ఆయన అందరిచే కీర్తింపబడుచున్న "కీర్తనీయుడ'ని క్రైస్తవులు తలంచుట తప్పుకాదుసుమా! బైబిలు నందు గల వచనాలవల్ల క్రైస్తవులందరూ ఆయనను లోక రక్షకుడని, దేవుని కుమారుడని, తన శిలువ మరణంలో చిందించిన పరిశుద్ధ రక్తం వల్ల మన పాపాలకు ప్రాయశ్చిత్తం చేసారని విశ్వసిస్తారు. అంతటి మహిమా స్వరూప జీవన విదానము తమ బ్రతుకుకాలంలో చూపించుట శరీరాశలు, నేత్రాశలు, జీవపు డంబములు గల మానవులకు బహుకష్టతరము. యేసుక్రీస్తు తన బ్రతుకుకాలంలో పరలోకపు తండ్రియైన దేవుని పని సంపూర్తిగా నెరవేర్చుటకు బద్ధులైయున్నట్లును బైబిలునందు లేఖనాలు స్పష్టపరుస్తాయి. అందరును తమ కొరకు, తమ వారి కొరకు జీవిస్తున్నట్లు మనకు తెలుసు. యేసుక్రీస్తు మాత్రం తమవారిని గూర్చి అన్న మాటగా బైబిలునందున్న వచనం చూసి గ్రహించుకుందాము.

ఆయన జనసమూహములతో ఇంక మాటలాడుచుండగా ఆయన తల్లియు, సహోదరులును ఆయనతో మాటలాడగోరుచూ వెలుపల నిలిచియుండిరి. అప్పుడొకడు ఇదిగో నీ తల్లియు, సహోదరులును నీతో మాటలాడవలనని వెలుపల నిలిచియున్నారని ఆయనతో చెప్పెను. అందుకాయన తనతో ఈ సంగతి చెప్పినవాని చూచి, నా తల్లి యెవరు? నా సహోదరులెవరు? అని చెప్పి తన శిష్యులవైపు చెయ్యిచాపి ఇదిగో నా తల్లియు నా సహోదరులును, "పరలోకమందున్న నా తండ్రి చిత్తము" చొప్పున చేయువాడే నా సహోదరుడు నా సహోదరి నా తల్లియునై యున్నాడనెను. (మత్తయి 12 : 46-50)

ప్రియులారా! పై దేవుని మాట చదివారు. మనమైతే మన బ్రతుకుకాలంలో మన వారిని గూర్చి అలా అనగలమా? దేవుని చిత్తము చొన్పున చేయువారినే ఆయన తల్లి, సోదరి, సోదరులున్నారు. దేవునికి చిత్తముందని, దేవుని ఇష్టప్రకారము మనందరము భూమిపై జీవించి, మరణం తరువాత దేవుని చెంతకు పరలోకం చేరాలని తెలుసుకుని జీవిస్తున్నవారు విజ్ఞానయుగం అనుకుంటున్న నేటి దినాలలో ఎందరుంటున్నారు? ఎందరికి వారి తల్లిదండ్రులు దేవుని గూర్చి, ఆయన సంకల్పాలను గూర్చి బోధిస్తున్నారు. అలాంటి తండ్రులు, తల్లులు బహుకొద్దిమందే ఉంటారు. అనేకులు తమవారికి జీవితం ఒక పరుగు పందెమని, పరుగెత్తి గెలుస్తూనే ఉండాలని, నిలబడితే ఓడిపోతారని చెప్తూ




తమవారిని జీవితమనే పరుగుపందెంలో గెలిచే వారుగా ఉండాలని చూచుటకు ప్రయాసపడతారు. అలా చేయుట, చెప్పుట వారిని ఎంతవరకు గెలిచేవారుగా చేస్తుందని అలోచిస్తే వారి జీవితాలలో గెలుపు తక్కువగానే ఉంటుంది. ఒకవేళ వారు గెలిచినట్లున్నను వారిని ఆ గెలుపు మానసిక ఒత్తిడికి గురిచేస్తుంది. మనసుకి శాంతివ్వని గెలుపు గెలుపెలా అవుతుంది? కాలేజీ పిల్లలను అలా ఒత్తిడికి గురిచేయుట వలన అనేకమంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారని మనము తరచూ పేపర్లలో చూస్తుంటాము. ఆ విధంగానే అత్యున్నత స్థాయికి జీవితంలో ఎదిగామని తలంచువారిలో కొందరు ఆత్మహత్యలతోనే తమ జీవితాలను ముగించుకొనుట మనకు తెలియని విషయంకాదు. వారలా అగుటకు వారికి కలిగే మానసిక వత్తిడే కారణమని మానసిక వత్తిడిలపై రీసెర్చి చేసినవారు తెలియజేస్తున్నారు. ఒక మనుష్యుడు లోకమంతయు సంపాందించుకొని తన ప్రాణమును పోగొట్టుకొంటే అతనికేమి ప్రయోజనము. (మత్తయి 16: 26)

పైమాట ఆత్మహత్యలతో ప్రాణాలు పోగొట్టుకున్న అనేక లోక ప్రసిద్ధులను గూర్చి ఎంత చక్కగా వివరించిందో చూసారు. మనకు, మన కుటుంబాలకు అటువంటి శ్రమలు కలుగ కూడదని, మనమంతా దేవుడిచ్చిన ప్రశాంత వాతావరణంలో, మానసిక ప్రశాంతతో జీవించునట్లు ఉండాలని దేవుని వేడుకుందాము. అటువంటి మంచి జీవితం దేవుడు మనందరకును దయచేయును గాక. ప్రభువైన యేసుక్రీస్తు చేసిన కార్యాలు తలచుకొంటే ఆయనెలా అంతటి గొప్పకార్యాలు చేయగలిగారు అని పరిశీలిస్తే ఆయన బాల్యం నుండి దైవభక్తి, దేవుని పనులయందు ఆసక్తి యుండుటవలననే విషయం బైబిలు చదివిన వారికి తెలుస్తుంది. దేవుని యందు భయభక్తులు గలవారందరూ తమ బ్రతుకుకాలంలో ఉన్నతులుగానే జీవిస్తారు. అటువంటివారు ఎటువంటి వత్తిడి ఎదురైనా సునాయాసంగా జయిస్తారు. యేసుక్రీస్తు బాల్యమందే దేవుని యందు ఆసక్తి ఉన్నవారని తెలియజేసే వాక్యము.

ఆయన పన్నెండేండ్ల వాడై యున్నప్పుడు పస్కాపండుగ ఆచరించుటకై వాడుక చొప్పునవారు యెరూషలేముకు వెళ్లిరి. ఆ దినములు తీరిన తరువాత వారు తిరిగి వెళ్ళుచుండగా "బాలుడైన యేసు" యెరూషలేములో నిలిచెను. ... మూడు దినములైన తరువాత ఆయన దేవాలయములో బోధకుల మధ్యను కూర్చుండి వారి మాటలను "ఆలకించుచు వారిని ప్రశ్నలడుగుచు' ఉండగా చూచిరి. ఆయన మాటలు వినినవారందరు ఆయన ప్రజ్ఞకును ప్రత్యుత్తరములకును విస్మయమొందిరి. ఆయన తల్లిదండ్రులు ఆయనను చూచి "మిక్కిలి ఆశ్చర్యపడిరి"... ఆయన- మీరేలా నన్ను వెదకుచుంటిరి? "నేను నా తండ్రి పనులు మీద నుండవలెనని" మీరెరుగరా అని వారితో చెప్పెను. (లూకా, 2 : 42, 50)

ప్రభువైన యేసు పన్నెండేండ్ల బాలునిగా వున్నప్పుడు దేవుని జ్ఞానం మాట్లాడి బోధకులను, తల్లిదండ్రులను, విన్నవారందరిని ఆశ్చర్యపడేట్లు చేశారు. బాల్యం నుండే ప్రభువు పరలోకపు తండ్రిని గూర్చి కలిగియున్న ఆశక్తి మనలను కూడా ఆశ్చర్య చకితులను చేయాలి. ఎందుకంటే పన్నెండేండ్ల వయసులో మనమెలా జీవించామో, ఇప్పుడు అదే వయస్సు గల మనపిల్లలు ఎలా జీవిస్తున్నారో దేవునియందు ఎంతటి ఆశక్తి కలిగివుంటున్నారో మనకు తెలుసు. అందుకే ఆయన కీర్తనీయుడు. యేసుక్రీస్తు బాల్యంనుండి యవ్వనం వరకూ తల్లిదండ్రులకు లోబడి జీవించి, యూదుల ధర్మశాస్త్రం ప్రకారం ఆయన తన ముప్పదేండ్ల వయసు నందు పరలోకపు తండ్రిని ప్రకటించుట మొదలుపెట్టి, కేవలం మూడున్నర సంవత్సరాల కాలంలో దేవుని గూర్చి చేయవలసిన కార్యాలు సంపూర్ణంగా ముగించి మనకు మాదిరి చూపారు. ఇప్పుడైతే మనకు యూదులకున్నటువంటి ఆచారాలు లేవు. పిలువబడిన మనందరం ఆయనను ప్రకటింపబద్ధులం. ఆయన కేవలం మూడున్నర సంవత్సరాల కాలంలో చేసిన పరిచర్య ఇప్పటికిని నిలిచి మనందరకును తెలియబడింది. మరెప్పటికిని నిలిచి అనేకులకు తెలియజేయబడి ఆయనకు శిష్యులగా (క్రైస్తవులుగా) మారుస్తుంది. మూడున్నర సంవత్సరాలు సువార్తకే అంతటి శక్తి ఎలా వచ్చింది? ఆలోచించండి! ప్రభువైన యేసుక్రీస్తు దేవుని (తండ్రిని) ప్రేమించారుకాబట్టి. పరలోకపు తండ్రి చిత్తాన్ని లోకానికి బయలుపరిచారు కాబట్టి. దేవుని ఉన్నతత్వాన్ని, శేష్టత్వాన్ని తన బ్రతుకు కాలంలో తన శరీరంలో నెరవేర్చారు. మానవ శరీరాకారంలో దేవుని ఉన్న తత్వాన్ని లోకానికి బయలుపరుచుటచే ఆయన కీర్తనీయుడు.

దేవత్వము యొక్క సర్వపరిపూర్ణత శరీరాకారముగా క్రీస్తునందు నివసించు చున్నది. కొలసీ2:9.

ప్రియులారా లోకంలో జీవిత చరిత్ర వ్రాయబడి అద్భుతంగా జీవించిన వారిలో యేసుక్రీస్తుకు ఉన్న స్థానం అత్నున్నతమైనదని మనమెల్లప్పుడు గుర్తించుకోవాలి. ఆయన జీవన విధానం అప్పటి నుండి ఇప్పటి వరకు అనేకులకు ఆశ్చర్యమే. లోకులలో అనేకులు ప్రభుచరిత్ర పూర్తిగా తెలియని వారు కూడా ఆయనను అభిమానిస్తారు, గౌరవిస్తారు. కానీ క్రైస్తవులమైన మనవలననే అనేక చోట్ల ఆయన నామము దూషింపబడుట విచారకరం. అలా జరుగుటకు కారణం క్రైస్తవులతో కొందరు బైబిలు చదివి గ్రహించకపోవుటేనని, బైబిలు చదివి గ్రహించు క్రైస్తవులకు సులువుగా అర్థమవుతుంది. ఈ రోజులలో అనేక క్రైస్తవ కుటుంబాలు ఆదివారం ఆరాధనలకు, తరువాత దినాలలో కూటములు, సభలకు వెళ్ళి అదే తమజీవితాలకు చాలు అనే ధోరణిలో ఉంటున్నాయి. బైబిలు దేవుని వాక్యమని, ఆవాక్యమే శరీరధారియైన యేసుక్రీస్తుని తెలిసిన మనమే బైబిలును (యేసుక్రీస్తు) మరెక్కువగా చదివి తెలుసుకొనుటకు ఇష్టపడుతున్నామా? లేదా? మనకై మనం వేసుకోవాల్సిన ప్రశ్న అని నేను మీకు తెలియజేయనవసరంలేదు. అలాంటివారు భక్తిగల క్రైస్తవవిశ్వాసులకు ఎన్నిసార్లో ఎదురైఉంటారు. బైబిలు తెలిసిన బోధకుల యొద్దకు వెళ్ళి నేర్చుకొనుటకు వారు కనీసం ఇష్టపడనివారుగా ఉంటారు. వారు విశ్వాసుల ఇళ్ళలో అన్నిరకాల మాటలు ఆడుతారు, కాని బైబిలు గూర్చి మాత్రం మాట్లాడేది బహుతక్కువ. బైబిలు సెమినార్లకు వెళ్ళి నేర్చుకోవాలనే ఆశ వారిలో కనీసం కనపడదు. అటువంటివారు ఇదిచదివిన తరువాతైనా బైబిలు నేర్చుకొనుటకు ఆశక్తి చూపుట వారికి మేలు చేస్తుంది. బైబిలు నేర్చుకొనుట అంటే ప్రభువైన యేసుక్రీస్తును మరెక్కువగా ఎరుగుటయే. ఆ విధంగా క్రైస్తవులు వారికంటే జ్ఞానులైన వారి యొద్దకు వెళ్ళి, వారి అనుభవజ్ఞానంతో కూడిన బైబిలు విశ్లేషణ తెలుసుకుంటూ క్రీస్తునందు ఎదుగుట వారికిని వారి సంఘ విశ్వాసులకును ఆశీర్వాదకరము. అలా అందరూ ఒకరినొకరు సన్మానించుకొంటూ యేసుక్రీస్తును గూర్చి ప్రకటిస్తే ఆయన సర్వలోకముచే "కీర్తనీయునిగా" ఘనపరచబడతారు. అలా అందరిచే ఆయనను కీర్తించునట్లు క్రైస్తవులుండుటచే యేసు క్రీస్తుని గూర్చి స్తుతికీర్తనలను బట్టి నీవు పూజ్యుడవు (నిర్గ 15:11) అనేవాక్యం మన బ్రతుకు కాలంలో ఆయన విషయంలో నెరవేర్చిన వారమవుతాము. మన సువార్త వలన అందరును ఆయనకు కీర్తిస్తే

ఆయన కీర్తి గానము చేసిరి (కీర్త 106:12) వాక్యం నెరవేరుతుంది. అలా ప్రవచనాలు సంపూర్ణమైనవిగా కనబడనట్లు మనజీవితాలను మలచుకుందాము. మన జీవనయాత్ర భూమిపై ముగిసేలోపే ఆయనను అందరు కీర్తించే కీర్తనీయునిగా చూడాలనే ఆశ ప్రతి క్రైస్తవునిలో ఉండాలని ఆశించుట క్రైస్తవ లక్ష్యం కావాలి. మనందరము కూడి ఆయనను కీర్తిస్తూ జీవితాలను ముగించుకుందాము. అందరిచే ఆయన కీర్తించబడాలని కోరుకుంటూ దేవుని ప్రార్ధిద్దాం!

యెహోవా (ఉన్నవాడు లేక మనందరకును తండ్రియైనదేవుడు) గొప్పవాడును "బహుకీర్తనీయుడునైయున్నాడు" (కీర్త 48:1) - ఆమెన్ (అట్లవునుగాక)

**గమనిక:**

**మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు.** -ఎడిటర్

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

## ఎడిటోరియల్


సంపుటి:1 సంచిక:5 అక్టోబర్ 15-31, 2006



## మా కొరకు ప్రార్థించుడి!

ప్రభువునందు ప్రియులందరకును యేసుక్రీస్తు నామమున శుభాభివందనములు. పత్రిక మొదలైనప్పటినుండి ప్రభువైన యేసుక్రీస్తు మాపై చూపుచున్న కృపను వర్ణించుటకు మాటలు చాలుటలేదు. అదే విధమైన అభిప్రాయము ప్రభువునందు ప్రసిద్ధులు వెలిబుచ్చి మమ్మును ఆదరిస్తున్న విధానమునకై దేవునికి స్తోత్రములు. అనేకమంది కాపరులు, విశ్వాసులు స్వయంగా నన్ను ఆదరించుట, తమకు క్రైస్తవనాడు పత్రిక పంపమని చెప్పుట నేను మరువలేనిది. నా జీవితంలో క్రైస్తవునిగా, పత్రికా సంపాదకునిగా ఈ విధంగా అందరిచే అభిమానపాత్రునిగా మారుతానని ఊహించనైనాలేదు. అట్టి మహద్భాగ్యాన్నిచ్చిన ప్రభువైన యేసుక్రస్తును మా జీవితాంతము ఇహమందు ప్రకటింపబద్ధులైయున్నాము క్రీ॥శ॥ 2005 లో నేను కొందరికే తెలిసినవాడిని. ప్రభువు చేసిన ఆశ్చర్యకార్యం వలన క్రీ॥శ॥ 2006కే రాష్ట్రవ్యాప్తంగా నేను ఎందరికో తెలిసిన వాడనైనాను. అనేక క్రైస్తవుల ఆదరాభిమానాలను పొందినవాడిగా మార్చబడితిని. ఈ దీవెన లోకసంబంధమైనది కాదని నేను చెప్పగలను. లోకంలో, జీవన విధానంలో నేను చిన్నవాడనే కానీ క్రీస్తులో అన్ని ఉన్నవాడనైనాను. నా నిమిత్తము, సువార్త నిమిత్తము ఎవేవి విడిచిపెడతారో అవి అన్నియు ఇహమందును, పరమందును అనేకం పొందుదురు అని ప్రభువుచెప్పిన మాటనా విషయంలో కూడా నెరవేరినందుకు తండ్రియైన దేవునికి యేసుక్రీస్తు నామమున కృతజ్ఞతాస్తుతులు చెల్లించుకుంటున్నాను. ప్రభువు మనందరకును ఇచ్చిన వాగ్దానం ప్రకారం నాకు ఈ రోజు క్రీస్తునందు అనేక తల్లిదండ్రులు, తల్లులు, సోదర సోదరీలు ఏర్పడిన విధానమును బట్టి కృతజ్ఞుడ్ని. వారందరూ నన్ను ప్రోత్సాహపరచు విధానాన్ని బట్టి దేవునికి స్తోత్రాలు. కేవలం ఇప్పటికి నాలుగు పత్రికలే విడుదలయ్యాయి ఇది ఐదవది. అతి తక్కువ సమయంలో ఆంధ్రలో అనేకచోట్లకు క్రైస్తవనాడును పరిచయం చేసినట్లు ప్రతి ప్రాంతం నుండి నాకు తోడుగా అనేక సహోదరులు, సహోదరిమణులను ఏర్పరచిన దేవునికి వందనాలు. క్రైస్తవనాడులో ఉంటూ సహకరిస్తున్న మా వారందరిని మీ,మీ, ప్రార్థనలలో గుర్తు చేసుకోవాలని, పత్రికా పరిచర్యలో ఎటువంటి శోధన, వేదనలు కలుగ కుండునట్లు మీ అనుదిన పరిచర్యలో ప్రార్థించాలని మరీ మరీ గుర్తు చేస్తున్నాను. పత్రికా పరిచర్య కొంత కష్టతరమైనది కాబట్టి మీ ప్రార్థనలే మీ, మా క్రైస్తవనాడు విజయ రహస్యం కావాలని ఆకాంక్షిస్తున్నాను. పదిహేను రోజులకు పత్రికలో అనేక బైబిలు సంగతులు వ్రాయాలంటే ఎంతో చదివి, గ్రహించే శక్తికావాలి. ప్రతిదినం అటువంటి శిక్షణలో నేను ఉండునప్పుడు తగిన శక్తి పొంది అనేక విషయాలు గ్రహించి అనేకులకు మేలుకలుగునట్లు వ్రాయుశక్తిని, ఎందరినో కలిసి వారి వివరాలు వ్రాయునప్పుడు తిరిగే సమయం సద్వినియోగం అవ్వనట్లును ప్రార్థనా సహకారము అందించాలని మరోమారు మీకు గుర్తుచేస్తూ....

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము మా కొరకు ప్రార్థించుడి" (2 థెస్స 3:1)



క్రైస్తవనాడులో ప్రచురించు బైబిలుకు సంబంధించిన ప్రతి వివరణ అనంతమైన దేవుని జ్ఞానంలో కొంతమాత్రమే. మరెక్కువ తెలుసుకొనుటకు మీ సందేహాలను వ్రాయండి. మీ, మా క్రైస్తవనాడులో వివరణాత్మకంగా ప్రచురించుటకు అవకాశం ఇచ్చినవారిలో మీరు ఒకరై ఉండాలనే మా ఆకాంక్ష.

మీ అడ్వర్టైజ్‌మెంట్లు మొదలగువాటి విషయమై ఎడిటర్‌ను సంప్రదించగలరు.
ఎడిటర్ : వై.కె. రాజు, సెల్ : 98491-34647

# దేవుని జ్ఞానం-మానవ విజ్ఞానం

**"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్సు సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతి అంతయు దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమే అని తెలియజెప్పుటకు చేయు ప్రయత్నమే ఈ "దేవునిజ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్దేశము.**

**మా**నవులకు విజ్ఞానం పెరుగుట వలన దేవుని శక్తిని మరెక్కువగా తెలుసుకొనుటకు వీలుకలుగుతుంది. అది మానవులకు దేవుడిచ్చిన ఉచిత కృప మాత్రమే !

విమానాలు, హెలికాప్టర్లు, అంతరిక్షయానానికి ఉపయోగించే కొలంబియా వంటి అంతరిక్ష నౌకలు కనిపెట్టుటకు మూలకారకులైన వారు రైట్ సోదరులని మనకు తెలుసు. రైట్ సోదరులు క్రీ॥శ॥ 1930లో విమానమును, ఫోక్‌ఉల్ఫ్‌కర్ అనే ఆయన క్రీ॥శ॥ 1936లో హెలికాప్టర్‌ను తయారు చేసారు. ఈనాటికి అవి అనేక మార్పులకు లోనై అత్యాధునిక సూపర్‌సోనిక్‌లు, గ్రహాలకు ప్రయాణించే కొలింబియా వంటి అంతరిక్ష నౌకలను తయారు చేసేంత స్థాయికి తీసుకువెళ్ళాయి. మానవులు భవిష్యత్తులో ఎగురుచూ వచ్చెదరని దేవుని ఆత్మప్రేరణతో ప్రవక్తయైన యెషయా ద్వారా దేవుడు మనకొరకు వ్రాయించిన ప్రవచనం...

**"మేఘమువలెను ఎగయు గువ్వల వలెను గూళ్ళకు ఎగసివచ్చు వీరెవరు?" (యెషయా 60:8)**

పై వాక్యభావం మనం గ్రహించుకుంటే తన పిల్లలైన మానవులు భవిష్యత్తులో మేఘము ప్రయాణించునట్లును, గువ్వలు ఎగురునప్పుడు ఏ విధంగా ఉంటాయో, అదేవిధంగా మానవులు ఎగురుతూ వస్తారని ముందే చెప్పి, వ్రాయించి మనకొరకు భద్రపరచిన దేవుని మహాకృపను ఏమని వర్ణించగలము? ఆలోచించండి.

**"సముద్రపు దిక్కుననున్న జనులు వణుకుదురు. వారు వణుకుచు పక్షులు ఎగురునట్లుగా ఐగుప్తుదేశములోనుండి వత్తురు. గువ్వలు ఎగురునట్లుగా అష్షూరు దేశములోనుండి ఎగిరి వత్తురు. నేను వారిని తమ నివాసములలో కాపురముంతును. ఇదే యెహోవా వాక్కు" (హోషేయా 11:11)**

నేటి దినాలలో మనుష్యులలో స్థోమత గల వారందరూ వాడుచున్న మోటారు వాహనములైన కార్లు, స్కూటర్లు, బైక్‌లు మొదలగువాటి విషయమై బైబిలునందున్న ప్రవచనము...

**"వీధులలో రథములు మిక్కిలి తొందరగా పోవుచున్నవి, రాజమార్గములలో రథములు ఒకదాని మీద నొకటి పడుచు పరుగెత్తుచున్నవి, అవి దివిటీల వలె కనబడుచున్నవి, మెరుపులవలెఅవి పరుగెత్తుచున్నవి" (నహూము 2:4)**

పై వాక్యంలో గల అర్థం మనమాలోచిస్తే రథములు అని వాడబడినమాట అప్పటి కాలమాన పరిస్థితులకు చెందినది. అప్పుడు ప్రవక్త రథముల కంటే గొప్పవి చూడలేదు కాబట్టి దేవుడు తనకు తెలియజేసిన భవిష్యత్తుకు సంబంధించిన వాహనములను రథములతో పోల్చినట్లు పై వాక్యం గ్రహించువారు సులువుగా తెలుసు కోగలరు. ఎందుకంటే జంతువులతో నడుపబడే రథములు కొంతవేగం కంటే ఎక్కువ వేగంతో వెళ్ళలేవు. రాత్రివేళలో వాడే దివిటీలు అప్పటి మానవులకు వెలుగనిచ్చే దీపాలు. తొందరగా పోవు వాహనములకు గల వెలుగు (హెడ్ లైట్‌లను)ను దివిటీలతో పోల్చి ప్రవక్త వ్రాసారు. నేటి వాహనాల జోరు మనకు తెలియనిది కాదు. ఆ వేగమును గూర్చి మెరుపులవలె అని ప్రవక్త మెరుపు ఎంత వేగంగా వచ్చి వెళ్తుందో అలాగే అవి రాజమార్గములలోకి (వి.ఐ.పి.రోడ్లు) వచ్చి వెళ్తున్నాయి అని వ్రాసాడు. ఆ మెరుపు వేగమే ఈనాడు అనేకుల ప్రాణాలు రహదారులలో పోవుటకు కారణమవుతున్నాయి. ప్రభుత్వమెన్ని జాగ్రత్తలు చెప్పిననూ, రహదారి భద్రతా వారోత్సవములు జరిపినను మానవులు జాగ్రత్తపడక, దేవుడిచ్చిన తమ అమూల్యమైన జీవితాలను ప్రమాదాలలో చిన్నాభిన్నం చేసుకొనుట మనకు తెలుసు. తన పిల్లలైన మనందరి కోసము దేవుడు తన గ్రంథమైన బైబిలునందు పొందుపరచిన ఇటువంటి వాక్యాలే మనము గ్రహించి, వాటిని ఆచరించి, మన కుటుంబాలకు, పిల్లలకు నేర్పి, దేవుడిచ్చిన జీవితాన్ని ఆయన కొరకు బ్రతుకుతూ ఎటువంటి ప్రమాదాలకు లోనుకాకుండా సుఖశాంతులతో భూమిపై జీవించుటకు ఇష్టపడుదాము.

**"మెరుపులు బయలువెళ్ళి చిత్తము ఉన్నామని నీతో చెప్పునట్లు నీవు వాటిని బయటికి రప్పింపగలవా?" యోబు 38:35.**

దేవుడు ఆనాడు అనగా క్రీ॥పూ॥ సుమారు 1500 సం॥ యోబు భక్తుని ప్రశ్నించిన మాట పైన మీరు చదివారు. దేవుడు తను చేసిన ప్రతిదానిపై మానవునికి అధికార మిచ్చినట్లు వ్రాయబడిన మాట కీర్తన గ్రంథం 8:6 లో కలదు. అందుకారణంచే దేవ నిర్మితమైన ఆకాశ, మహాకాశాలు అందున్న సమస్తముపై మానవునికి అధికారము కలదు. వాటిని శాసించి తనకు అనుకూలంగా మలచు కొనుశక్తి దేవుడు మానవులకిచ్చినట్లు గ్రహించుకుందాము. ఎందుకనగా మానవులందరూ దేవుని పిల్లలు, అవి అన్నియు భూమిపై గల మానవులకు సేవచేయు దేవుని దూతలు సేవకులైన ఆత్మలు గనుక అవి మనకు లోబడు తున్నాయి. మెరుపులో విద్యుత్తు ఉందని, మెరుపు అంటేనే విద్యుత్తు అని నేటి శాస్త్రవేత్తలు మనకు తెలియజేసారు. విద్యుత్తరంగాలు శబ్దతరంగాలుగా మారి మనకు రేడియోలలో, టివీలలో ప్రసారాలు అందించినపుడు మనతో వారు పలికే మొదటిమాటే "చిత్తము మేము న్నాము" అని, మానవులకు ఇప్పటి అత్యాధునిక ప్రసార సాధనాలు చేయుటకు ప్రేరణ దేవునిదైతే, రేడియోద్వారా మానవ జీవన విధానం కొత్తవరడికి శ్రీకారం చుట్టి, దానిమూలంగా నేటి తరమువారు అనేక రకాల ప్రసార సాధనాలను కనిపెట్టుటకు మూలకారకుడైనవాడు క్రీ॥శ॥ 1901లో ఇటలీలో జన్మించిన మార్కొనీ. ఆయన కనిపెట్టిన రేడియో ఈనాటి ఆధునిక మానవులు యోబుతో దేవుడు పలికిన మాటలను నిజం చేయుటకు కారణమైంది.

☆

**ప్రియులారా భవిష్యత్తులో మానవులు ఎలా ఉంటారు, ఏమి చేస్తారు అని మానవ మాత్రులెవ్వరూ చెప్పలేరు. ఇది కాదనలేని నిజం. భవిష్యత్తు చెప్పగలవాడు దేవుడే అని ఆస్తికులు (దేవుని నమ్మినవారు) నమ్ముట తప్పుకాదు సుమా. పరిశుద్ధ గ్రంథమైన బైబిలు ద్వారా భవిష్యత్తు చెప్పిన దేవుడు మానవులచే ఎల్లవేళలా పూజార్హుడు. పరిశుద్ధ గ్రంథములో ఇటువంటి అనేక దేవుని మాట లు కలవు. మీ క్రైస్తవనాడు వాటి ని ధారావాహికంగా ప్రచురిస్తుంది. మీకు తెలిసినవి మీరు కూడా పంపి సహకరించండి. అనేకులకు మేలుకరంగా బైబిలు యొక్క ఔన్నత్యాన్ని లోకానికి తెలియజేయు వారిలో మీరూ ఒకరవ్వండి.**



# చాకిరేవు



- ఎడిటర్

# మన సహవాసము ఎవరితో...?

ప్రియులారా!

నేటి దినాల్లో కొందరు క్రైస్తవ విశ్వాసులు ఒకరికొకరు ఎదురైతే వారు మాట్లాడే మొదటి మాట "బ్రదరూ మీరెక్కడకు ఆదివారం వెళ్తున్నారు?" ఈ ప్రశ్నకు అవతలివారు మేము ఫలానా సహవాసమునకు వెళ్తున్నాము అని బదులిస్తారు. ఫలానా అని నేను వ్రాయుటకు కారణం ఎవరి పేరు వ్రాసినా వారిని ఎత్తిచూపించినట్లవుతుంది. అందువలన పేరు వ్రాయలేదు గమనించగలరు. ఎందుకంటే ఇది విశ్వాసులందరికినీ బాగుగా తెలిసిన విషయమే! అటువంటి వారు ప్రియులారా ఇకపై నేను మిమ్మును దేవుని సహవాసము చేయువారమని చెప్పుకునేటట్లు ఉండాలనే ఆశయం కలిగి ఈ వ్యాసం వ్రాసానని గ్రహించగలరు. భూమిపై మన బ్రతుకుకాలంలో మనందరి సహవాసం ఎవరితో అని బైబిలునందు చూసి గ్రహించుకుందాము.

**"మన సహవాసమైతే తండ్రితో కూడను ఆయన కుమారుడైన యేసుక్రీస్తుతో కూడను వున్నది"** (1 యోహాను 1:3)

పై దేవుని మాట మీరు చదివి గ్రహించారనే నమ్ముతున్నాను. దేవుని మాటలకు వ్యతిరేకంగా మాట్లాడుట మనకు న్యాయమా? ఆలోచించండి. మీరలా మాట్లాడితే మీకు తెలియకుండానే వాక్యవ్యతిరేకులై దేవుని ఉగ్రతా పాలవుతారు జాగ్రత్తపడండి. ఇంతవరకు మీరు తెలియక అలా వారి సహవాసమని, వీరి సహవాసమని వ్యక్తులపేర్లు చెప్పినవారుగా ఉంటే ఇది చదివిన తరువాతైనా మారాలి. ఎప్పుడునూ ఉన్నవాడైన పరలోకపు తండ్రి మరియు ఆయన కుమారుడైన యేసుక్రీస్తు సహవాసులమని చెప్పుకొనుటకు ఇష్టపడి సిద్ధపడాలి. మానవులెంతటివారైననూ మరణానికి పాత్రులే! అటువంటి అస్థిరమైన, యాత్రికులైన మానవ సహవాసకులమని మనము చెప్పుకొనుట తగదు. ఈ విషయమై భవిష్యద్ జ్ఞానము గల దేవుడు మనపై గల తన అపారప్రేమను కనబరిచి, రక్షించుకొని తన చెంతకు మనలను చేర్చుకొనుటకు వ్రాయించిన మరొకవచనం.

**"మన ప్రభువైన యేసుక్రీస్తను తన కుమారుని సహవాసమునకు మిమ్మును పిలిచిన దేవుడు నమ్మదగినవాడు"**

**(1కొరింథీ 1:9)**

మనందరమును యేసుక్రీస్తు సహవాసము గలవారమని లేఖనాలు చెప్తుంటే అనేకులు అవి గ్రహించక వారి పేరు, వీరి పేరు చెప్పుకుంటూ ఆ సహవాసము, ఈ సహవాసము అని చెప్పుట బైబిలుకు (యేసుక్రీస్తు)కు వ్యతిరేకము కాదంటారా? ఆలోచించండి. ఎందుకంటే పౌలు కొరింథీయులకు తన మొదటి పత్రిక వ్రాస్తూ (పరిశుద్ధాత్మ సహాయంతో)

**"మీలో ఒకడు నేను పౌలువాడను, ఒకడు నేను అపొల్లోవాడను, మరియొకడు నేను కేఫావాడను, ఇంకొకడు నేను క్రీస్తువాడనని చెప్పుకొనుచున్నారని నా తాత్పర్యము**

**(1 కొరింథీ 1:12)**

అపొస్తులుడైన పౌలు యేసుక్రీస్తు దర్శనం పొంది ప్రత్యేకంగా అన్యులకు సువార్త అందించుటకు ప్రభువుచే ఏర్పరచబడి, అందరి కంటే కడపటివాడైననూ శిష్యులందరి కంటే ఎక్కువ పత్రికలు ప్రభువు తోడ్పాటుచే వ్రాసినట్లు బైబిలునందు చూస్తాం.

విశ్వాసులు, శిష్యులు వారి సహవాసమని చెప్పుకొనుటకు వారు ఇష్టపడనట్లు మీరు చూశారు. పౌలుచే చెప్పబడిన వారికంటే మనము అధికులమా? అట్లనరాదు. వారి పేరులు జీవగ్రంథంలో శాశ్వతంగా లిఖించబడి నేటికినీ అనేకులచే చదువబడుచున్నాయి. అంతటి ఆధిక్యత వారు ప్రభువు వలన పొందారనే విషయం క్రైస్తవులు ఎరుగనిది కాదు. వారి తగ్గింపు స్వభావమే వారిని హెచ్చించింది. ఇది ప్రభువు తన శిష్యులకిచ్చిన వాగ్దానం. క్రైస్తవులమైన మనందరము సహోదరులుగా జీవిస్తూ మనలను మనము తగ్గించుకుంటూ ప్రభువు ఇచ్చు ఆధిక్యతను పొందుటకు సిద్ధపడదాము. దేవుడు మనందరకును అటువంటి స్వభావము దయచేసి నడిపించాలని ప్రార్థిద్దాము. మనమందరమును ఇప్పుడు క్రీస్తుతో (బైబిలు) సహవాసము చేస్తూ మరణం తరువాత తండ్రి యొద్ద సహవాసం (కలిసి నివసించువారిగా) ఉందాము. వ్యక్తుల పేర్లతో, వ్యక్తులతో సహవాసం చేయలేము, కూడదు, వ్యక్తుల పేర్లతో సహవాసము చేస్తున్నామని చెప్పుకునేవారు ఇకపై అలా చెప్పరనే నేను భావిస్తున్నాను. దేవుని మాటలకు మీరు విలువ ఇచ్చి లోబడతారని ఆశిస్తున్నాను. ఈ విషయమై ఇంకొక వచనం...

**"ఒకడు పౌలువాడను, మరియొకడు నేను అపొల్లోవాడను అని చెప్పునప్పుడు మీరు ప్రకృతి సంబంధులైన మనుష్యులు కారా? అపొల్లో ఎవడు? పౌలు ఎవరు? పరిచారకులే గదా! ఒక్కొక్కరికి ప్రభువు అనుగ్రహించిన ప్రకారము వారి ద్వారా మీరు విశ్వసించితిరి. నేను నాటితిని, అపొల్లో నీళ్లుపోసెను, వృద్ధి కలుగజేసినవాడు దేవుడే! కాబట్టి వృద్ధి కలుగజేయు దేవునిలోనే గానీ నాటువానిలోనైననూ, నీళ్లు పోయువాని లోనైననూ ఏమియూ లేదు. నాటువాడును, నీళ్లు పోయువాడును ఒకటే! (1కొరింథీ 3:4-7)**

ప్రియులారా మనందరమును సేవకుల ద్వారా దేవుడ్ని విశ్వసించునట్లు ఆయనే చేసుకొని వృద్ధి చేస్తున్నట్లు వ్రాయబడిన పై వాక్యభావం మీరు అర్థంచేసుకున్నారని నమ్ముతున్నాను. మనలను వృద్ధిచేయువాడు దేవుడేనని గ్రహించుకుందాము.

మన బ్రతుకు కాలంలో ఆ వృద్ధిని క్రీస్తును ఎరుగని, ఎరిగిన మెట్టుకు క్రైస్తవులందరినీ కనిపించు నట్లు మన జీవితాలను ప్రభువునందు బలపరచుకొంటూ క్రైస్తవులముగా సంపూర్ణులగుటకు సాగిపోదాము. దేవుడు మనకు సహాయం దయచేయును గాక

- ఆమెన్ (అట్లవును గాక)


## క్రైస్తవ వివాహ వేదిక

### కె.ఎస్.ఆర్. మినిస్ట్రీస్, అనకాపల్లి

**క్రిస్టియన్ మ్యారేజ్ బ్యూరో**, అనకాపల్లి
మా వద్ద అన్నికులములకు చెందిన డాక్టర్స్, ఇంజినీర్స్, ఉద్యోగ, వ్యాపార, సేవకుల సంబంధాలు కలవు. ఆసక్తి గలవారు సంప్రదించవలసిందిగా కోరుచున్నాము.

వివరాలకు : డైరెక్టర్
డోర్ నెం. 14-8-45,
శేఖర్‌రావు పెట్రోల్‌బంక్ ఎదురుగా,
నిదానం దొడ్డి, అనకాపల్లి, విశాఖ
జిల్లా, ఫోన్ : 08924-224886,
సెల్ : 93944 25186

పాస్టర్ కొలగాని
శ్రీనివాసరావు
సెక్రటరీ :
అనకాపల్లి యునైటెడ్
పాస్టర్స్ ఫెలోషిప్



## మేము దేవుని జతపనివారమై యున్నాము (1 కొరింథీ 3:9)

## 'క్రైస్తవనాడు'లో సువార్తసభలు, ప్రకటనల కొరకు ప్రాంతాల వారీగా సంప్రదించవలసిన జతపనివారు

**వై.కె.రాజు**, 9849134647, 0891-6575527(ర)
**పాస్టర్ జె.స్టీవెన్**, 9848709352, ఆరిలోవ, విశాఖ
**డి. ఐజక్**, ఆరిలోవ కాలనీ, విశాఖ
**పాస్టర్ ఎం.భాస్కర్**, కడప, 9866368503
**పాస్టర్ బి.ఎలీషా**, 0891-2601021, మధురవాడ
**పాస్టర్ సి.హెచ్.సూర్యనారాయణ** చీపురుపల్లి, 08952283243
**పాస్టర్ వి. ప్రసాద్‌పాల్**, అగనంపూడి, విశాఖ, 9396863828
**జె.సుందరబాబు**, 0891-6943095 పాతగాజువాక
**పి.డేవిడ్‌రాజీవ్** టెక్కలి, 9347262030
**పాస్టర్ పి.గమలీయేలు**, 9989369530 చంద్రయ్యపేట, శ్రీకాకుళం
**కె. మరియరాజు,మేరీ కుమారి**, విజయవాడ, 98483-17653, 9866282900
**పాస్టర్ జెషురూన్**, రాజాం, పాలకొండ 9391671905
**పాస్టర్ వరప్రసాద్**, 9849939375, విజయనగరం
**పాస్టర్ ఎం.మోహన్‌పాల్**, 9949704202, పార్వతీపురం
**పాస్టర్ కె.సామ్యూల్‌రాజు**, 9393261632, తూ.గో.జిల్లా
**ఆర్.చందరరావు, ఈశ్వరమ్మ** పొందూరు, శ్రీకాకుళం
**పాస్టర్ డానియేలు**, అరకు; **పాస్టర్ సామ్యేలు**, ఈతమానువలస
**పాస్టర్ ఎన్.బి.అనుగ్రహం**, ఆర్.కె.పురం, విశాఖ, 9247279195
**పాస్టర్ కె.నిత్యానందం**, పాలఖండ్యాం, శ్రీకాకుళం

**గమనిక: మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు.**

నేర్చుకుందాం! నేర్పుదాం!! ప్రభువు యిచ్చు మేలు పొందుదాం!!

# బైబిల్ ప్రాముఖ్యత

## నిత్య జీవమిచ్చునది బైబిలు

బైబిలును 'క్రైస్తవనాడు' ద్వారా వివరించ సంకల్పించితిమి. బైబిలును, అందుగల లేఖనములను, నెరవేర్పులను, మర్మములను దేవుని ఉద్దేశాలను ఒక క్రమం ప్రకారం వ్రాయాలని, అందరూ చదివి గ్రహించునట్లు విశదీకరించాలని మా ఉద్ధేశ్యమై యున్నది. మీ అందరి సహకారము, అనుభవజ్ఞానం మాకు తెలిపిన యెడల వాటిని కూడా అవసరాన్ని బట్టి తీసుకుంటాము. బైబిలు ప్రాముఖ్యత, ఔన్నత్యం తెలియని అనేకులకు తెలియజేయు వారిలో మీరు భాగస్తులు కావాలని మా ఆశ, మనలో కొందరు తమకు కలిగిన సందేహాలను కూడా ప్రశ్నలుగా మాకు పంపితే తగు వివరణతో వివరిస్తాము. బైబిలును గూర్చి చర్చించి మరింత సంపూర్ణముగా తెలుసుకొనుటకు అందరకును అవకాశం కలిగించాలనే మా అభిలాషను నెరవేర్చువారిలో మీరూ ఉంటారు కదూ!

బైబిలు గ్రంథ ప్రాశస్త్యము తెలియని అనేకులకు తెలియపరచువారిగా మనమందరము తీర్మానం చేసుకుందాము. లోకమంతా ఆ విధంగా జీవించుట మనందరికినీ కన్నతండ్రి అయిన దేవాది దేవునికి ఇష్టము. భూమిపై మన జీవనయాత్ర ముగియగానే ఆయన చెంతకు చేరువారుగా ఉండుటకు ప్రయత్నిద్దాము. బైబిలు మతగ్రంథము కాదని, అది దేవుని జ్ఞానగ్రంథమని, ఆయనను తెలుసుకొని జీవించుటకు మానవులకు ప్రసాదించబడినదని గ్రహించి, ముందు మనం నేర్చుకుని మనవారికి నేర్పుదాం! క్రైస్తవులలో ఇప్పటివరకు బైబిలును ఈ విధంగా ఆలోచించనివారుంటే కనీసం ఇప్పటినుండైనా బైబిలు చదువుట, గ్రహించుట తెలుసుకోవాలి. వారికేమైనా అర్థం కానివి వుంటే సంఘాలలో గల వారి పెద్దలను అడిగి మరీ తెలుసుకోవాలని 'క్రైస్తవనాడు' విజ్ఞాపనపూర్వకంగా తెలియజేస్తోంది.

బైబిలునందు వ్రాయబడియున్న సమస్తము చదివి గ్రహించినవారు, వాటిని ఆచరించువారు దేవునితో సమానులై ఉందురు. లోకంలో గల మానవులందరు ఆయనకు పిల్లలే గనుక వారు ఆయనతో సమానులైతే ఆయన ఎంతో సంతోషించే కన్నతండ్రియైన దేవుడు. ఆ విధంగా అందరూ ఉండాలనే ఆయన కోరిక. అటువంటివారే లోక ప్రసిద్ధులవుతారు, చరిత్రకారులవుతారు. అందరికిని అంతటి భాగ్యం కలుగుటలేదు. నేటి దినాలలోను, ముందు తరాలలోను అంతటి వారుగా ఉండే లోకప్రసిద్ధుల జీవితాలను చూస్తే వారి జీవన విధానాలను దేవుని గ్రంథమైన బైబిలులో వ్రాయబడిన దేవుని ఉద్ధేశ్యాలతో సరిపోల్చితే వారు కొంత తక్కువగా కనబడతారు. కొంత తక్కువగా ఉన్నవారే లోకంలో ప్రసిద్ధులైతే పూర్తిగా నెరవేర్చినవారు లోకంలో వేరెవ్వరికిని లేనంత ఖ్యాతిని పొందుదురనే విషయం మన ఆలోచనకు అందని విషయమేమీకాదు. దేవుని ఉద్దేశాలు గల గ్రంథముగా బైబిలును క్రైస్తవులమైన మనము నమ్ముతాము. అలా నమ్మి, చదివి, గ్రహించి, ఆచరించుటయే క్రైస్తవులకు ఉండవలసిన ప్రథమ లక్షణం. అలా ఆచరించుటయే క్రీస్తును (బైబిలు) అనుసరించుట. అలా అనుసరించే వారందరూ అందరిచే క్రైస్తవులనబడుతున్నారు.




క్రైస్తవులనుసరించునది క్రీస్తు తెలియజేసినమార్గం, క్రైస్తవమార్గం. ప్రపంచ జనాభాలో అత్యధికులు క్రైస్తవులు. వారిలో అనేక వర్గాలున్నను అందరూ లోకులచే క్రైస్తవులనబడుచున్నారు. యేసుక్రీస్తు జనన, మరణ, పునరుత్థానములను తెలియజేయు సంపూర్ణ గ్రంథమే బైబిలు. దేవుని వాక్యమని, ఆదియందు ఆ వాక్యం దేవుని యొద్ద ఉన్నదని, ఆ వాక్యం కూడా దేవుడేయని, అటువంటి వాక్యమే శరీరాన్ని ధరించి కృపాసత్య సంపూర్ణునిగా లోకులమధ్య నివసించెనని బైబిలు చదివిన వారికి యోహాను భక్తుడు యేసును గూర్చి వ్రాసిన యోహాను సువార్తలో కనబడుతుంది. యేసుక్రీస్తు ప్రభువే బైబిలని తెలుసుకున్న తరువాత ఆయనను తెలుసుకొనుటకు అనగా బైబిలును తెలుసు కొనుటకు ఎందరు ఇష్టపడుతున్నారు? ఆలోచించండి ! ఎందరు తమ పిల్లలకు బైబిలునందు గల దేవుని జ్ఞానాన్ని నేర్పుతున్నారు? నేర్చుకొనుటకు పంపుతున్నారు ? మనలో ఎందరి పిల్లలకు బైబిలులో కొంతైనా తెలుసు? ఎందరు సంపూర్ణముగా తెలుసుకొనుటకు ఇష్టపడుతున్నారు ? ఇంకెందరు తమ పిల్లలకు ఈ లోక చదువుల కంటే బైబిలు శ్రేష్టత్వము తెలుపుతున్నారు ? ఈ లోకపు చదువులు నేర్పుచూ వాటిని గూర్చి అనేకులతో గొప్పగా మాట్లాడువారు బైబిలు గొప్పతనం అలా అనేకులతో మాట్లాడగలుగుతున్నారా ? ఇవన్నియు ప్రశ్నలే ? జవాబు ప్రభువుకే తెలియును. ప్రియులారా మనం బైబిలు తెలుసుకుంటే అది మనకు ఆశీర్వాదకరం ఇహమందును, పరమందును. దేవునిని, ఆయన కుమారుడునైన యేసుక్రీస్తును ఎరుగుటకు బైబిలే ఆధారము.

"అద్వితీయ సత్యదేవుడవైన నిన్నును, నీవు పంపిన యేసుక్రీస్తును ఎరుగుటయే నిత్యజీవము" యోహాను 17 : 3.

ప్రియులారా ! పై వచనం మీరు చదివి గ్రహించారని నమ్ముతున్నాను. మనందరకును నిత్యజీవము కావాలంటే దేవునిని, యేసుక్రీస్తును పూర్తిగా తెలుసుకోవాలి. అది మనం బ్రతికి ఉండగానే చేయవలసిన కార్యక్రమము. అలా తండ్రిని, కుమారుని ఎరుగని వారికి నిత్యజీవం ఉండదనే కదా ఆ వాక్య భావం. దేవునిచే బహూకరించబడిన గ్రంధాన్ని మనము పరిశీలించబద్ధులమై యున్నాము. అందరకును అటువంటి అవకాశం ఉండకపోవచ్చు. ఎందుకనగా ఈ దేశంలో క్రైస్తవులెందరికో చదువు లేకపోవచ్చును. మరి చదువుకున్న క్రైస్తవులకున్న బాధ్యత ఎందరు నెరవేరుస్తుంటారని ఆలోచిస్తే అటువంటివారు కొందరే ఉండవచ్చు. చదవగలిగిన వారందరు బైబిలు చదివి చదువులేని వారికందరికిని తెలియజేయువారై ఉండాలి. ఆ విధంగా ఒకరికొకరు క్షేమాభివృద్ధి కలిగించుకోవాలి, దేవునిలో ఎదగాలి. మనలో అనేకులు క్రీస్తును తెలుసుకొని సంఘాలలో, కార్యక్రమాలలో ప్రసిద్ధులగుటకు ఇష్టపడువారుగా కనబడ్తారు. వారు క్రీస్తును నమ్మి, సంవత్సరములు గడిచినను, బైబిలును శ్రద్ధగా చదువనివారుగాను, అందుగల లేఖనాలను తెలియని వారుగానూ ఉంటుంటారు. అలా బైబిలును అర్థం చేసుకొనునట్లు చదువని క్రైస్తవులుంటారనే భవిష్యత్తు ఎరిగిన దేవుడు వారిని జాగ్రత్తపడమని హెచ్చరికగా తన గ్రంథమైన బైబిలునందు వ్రాయించిన వచనము చూడండి...

కాలమును బట్టి చూచితే మీరు బోధకులుగా ఉండవలసిన వారైయుండగా, దేవోక్తులలో మొదటి మూల పాఠములను ఒకడు మీకు మరల బోధింపవలసి వచ్చెను (హెబ్రీ 5 : 12)

ప్రియులారా ! పై వచనంలో దేవుడు అటువంటి వారికిచ్చిన హెచ్చరిక మనందమును తెలుసుకోవాలి. క్రీస్తునునమ్మి ఎంతకాలమైందో, ఎన్ని సంవత్సరాలు గడిచాయో ఒకసారి ఆలోచించుకోండి. మన పిల్లలైతే స్కూలులో చేరిన తరువాత ప్రతి సం॥ ప్యాసయి 10 సం॥లకు 10వ. తరగతి పాసవ్వాలని కోరుకుంటాము. అది తప్పుకాదు తండ్రులుగా, తల్లులుగా అది మన ఆశ. మరి మన విషయంలో కూడా పరలోకపు తండ్రియైన దేవునికి అటువంటి ఆశ ఉండుట సమంజసమే కదా? చదువని మన పిల్లలను మనమెలా శిక్షిస్తామో అలా మనల్ని శిక్షించే అధికారం దేవునికి లేదందుమా? అట్లనరాదు సుమా! గడచిన కాలాన్ని మనము వెనుకకు తీసుకురాలేము. కాలములను తండ్రి తన స్వాధీనమందుంచుకొని యున్నాడు. (అపో, 1:7) అందుకారణంగా మన జీవితాలలో మిగిలిన కాలమైనా దేవుని చిత్తప్రకారము ప్రతిదినం, ప్రతి సంవత్సరము బైబిలు నేర్చుటలో ఎదుగుచు అనేకులకు బోధించుచూ బోధకులుగా మారి దేవుని మాటను నెరవేర్చి, దేవునిని సంతోషపరచువారిగా జీవించుటకు ఇష్టపడుదాము. అట్టి జీవితము మనకును, మన పిల్లలకును, కుటుంబాలకును, ప్రభువు దయచేయునుగాక, ఆమెన్ (అట్లవునుగాక)

**ఆదికాండం వివరణతో వచ్చే సంచికలో మొదలవుతుంది.**

'క్రైస్తవనాడు' పత్రిక కొరకు సంప్రదించండి:
ప్రతిరోజూ ఉదయం 8 గం॥ నుండి రాత్రి 8 గం॥లోపు
సెల్: 9866113513

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

సంప్రదించండి:
9849134647, 0891- 6575527,
9393121588, 9866113513

ప్రత్యేకతలు

☞ బైబిలునందు మీకు గల సందేహాలకు జ్ఞానులచే సమాధానాలు ☞ ఆసక్తిగల యువతకు పత్రిక డిస్ట్రిబ్యూషన్ ఇచ్చి సహకరిస్తాము. సంప్రదించండి. ☞ మీ ప్రాంతాల సామాజిక వార్తలను పంపితే ప్రచురిస్తాము. ☞ మీ వివాహ ప్రకటనలు ఉచితంగా ప్రకటిస్తాము. ☞ మీ ప్రాంతాలలో గల క్రైస్తవుల సమస్యలు తెలియజేయండి. ☞ మీ సంఘాలలో జరిగే కార్యక్రమాలు మా వీలును బట్టి కవరేజీ ☞ ప్రభువునందు మీరు పొందిన మేలు చెప్పాలని ఉందా, వ్రాసి పంపండి. ☞ సంఘాలలో జరిగే కార్యక్రమ వివరాలు ఉచితంగా ప్రచురించుట ☞ క్రైస్తవ ఆధ్యాత్మిక సందేశాలు ఉచిత ప్రచురణకు పంపండి.

# బైబిల్ సొసైటీ (రూరల్) వారోత్సవాల్లో యెరూషలేము ప్రార్థనామందిరం వేదికగా ప్రసంగించిన బిషప్ డా॥ కె. జాన్‌పీటర్

విశాఖపట్నం బుచ్చిరాజుపాలెంలో గల యెరూషలేము ప్రార్థనా మందిరమునందు బైబిలు సొసైటీ రూరల్ వారిచే 2006, అక్టోబరు 28,29 తేదీలలో బిషప్ డా॥ కె. జాన్‌పీటర్ ముఖ్య ప్రసంగీకులుగా సాయంకాలం సభలు జరిగాయి. ఏర్పాటు చేసిన బైబిలు సొసైటీ వారిని గూర్చి మాట్లాడుతూ వారి సభలలో ఇప్పటికి 3 సార్లు ప్రసంగించినట్లు డా॥ కె.జాన్‌పీటర్ గుర్తుచేసుకున్నారు. ఆయన ప్రసంగించుటకు ముందు క్రైస్తవులు ఎలా ఉంటే బహుగా ఆశీర్వదించబడుదురో చెప్పిన విధానము ఆలోచింపదగినది, ఆచరింపదగినది. నేటి దినాల్లో అనేకులు పొందుటకు మాత్రమే ఇష్టము కలిగి ఉన్నవారుగా ఉన్నారని అది ఎంతమాత్రము హర్షింపదగినది కాదని అభిప్రాయపడ్డారు. ఇచ్చేవారు బహుగా దీవింపబడుదురని, అది ప్రభువు వాగ్దానమని చెప్పారు. ఇచ్చుటలో కూడా పూర్ణఔదార్యము కలిగి ఇవ్వాలని అలా ఇచ్చువారే ఆశీర్వాదాలు నోచుకుందురని వివరించారు. క్రైస్తవ కుటుంబములు ఇచ్చే కుటుంబాలుగా ఉండాలని పిలుపునిచ్చారు. అలా ఇచ్చుటలో శ్రమలు అనుభవిస్తే ఆ శ్రమలను బట్టియే సంతోషించాలని హితవు పలికారు వాక్యంలోకి వెళ్తూ...

**"అయినను ఏవేవి నాకు లాభకరములైయుండెనో వాటిని క్రీస్తు నిమిత్తము నష్టముగా ఎంచుకుంటిని"** (ఫిలిప్పీ 3 :7)

వాక్యాన్ని వివరిస్తూ పౌలు తన జీవితంలో అన్నియు కలిగినవాడైనను క్రీస్తును ఎరిగిన తరువాత లోకంలో తనకున్నదంతా నష్టముగా ఎంచుకున్నాడని ఆవిధంగానే మనము కూడా క్రీస్తే లాభమని, లోకమంతా నష్టమని భావించుకోవాలని హితవు పలికారు. వాక్యాన్ని 13వ వచనం వరకూ వివరిస్తూ పౌలు మూడుసార్లు నష్టం పొందినట్లు చెప్పారు. వాటిని వివరిస్తూ మొదటిది లోకంలో లాభకరమైనవి క్రీస్తు నిమిత్తము నష్టముగాను, రెండవది యేసుక్రీస్తు గూర్చిన అతి శ్రేష్టమైన జ్ఞానము సంపాందించుకొనుటకును, మూడవది యేసుక్రీస్తు సమస్త మానవాళి కొరకై చేసిన అన్ని కార్యములనూ ఎరుగు నిమిత్తము నష్టపరచుకొని, పెంటతో సమానంగా ఎంచుకొన్నాడని గంభీరంగా వాక్యాన్ని విడదీసి అందరిని ఆలోచించునట్లుగా ప్రసంగించారు. క్రైస్తవ కుటుంబాలన్నియూ అదేవిధంగా ఉండాలి. లోకాశలు కలిగినవారు క్రీస్తువారు కారు. అలా ఉంటే వారు దేవునిలో ఎదగలేరని చెప్పారు. మన జీవితాలలో పరుగు ఉండాలి. దేవునితో సహవాసము ఉండాలి. దేవుని దృష్టిలో మనమెలా కనబడుతున్నాము. క్రైస్తవ జీవితం, సంఘం, పరిచర్య పరుగులో ఉండాలి. ప్రధమంగా ఉండాలి. వెనుకున్నవి మరచి ముందున్న వాటికై పరుగు ఉండాలి. మన పరుగు బహుమానం పొందుటకే కావాలి. గురి యొద్దకే పరుగుండాలని చెప్పారు.

ఇంకనూ వివరిస్తూ....మన పరుగు బహుమానం పొందాలి. ఇక్కడ మీరు ఎంత పెద్దలైన ను కావచ్చు. పెద్ద సంఘాలలో మెంబరు అయినను కావచ్చు అవి దేవుని దృష్టిలో వారికి ఘనం తేలేదు. ఎత్తబడిన వారిలో మనము వుండాలి. అందరూ ఉండాలి. భూమిపై ఇప్పటి పరిస్థితులు వ్యాధులు, శోధనలు ఎక్కువ. మనకున్న సమయం తక్కువ కాబట్టి బహుమానం పొందునట్లుగురియొద్దకే పరుగెట్టి మన పరుగు కడముట్టించాలి. మనకు అన్నిటియందు తగ్గింపు ధోరణి ఉండాలి. మితముగా ఉండాలి. మనమైతే అక్షయమైన కిరీటము పొందువారిగా ఉండాలని తన ప్రసంగము ముగించారు. నేటి దినాలలో క్రైస్తవ కుటుంబాలకు ఇటువంటి ప్రసంగాలే అవసరం. వారి వారి బాధ్యతలు గుర్తుచేయు ప్రసంగాలు కొందరినైనా మారుస్తాయనుటలో మనకు ఎటువంటి సందేహమక్కరలేదు.

బైబిలు సొసైటీవారు ఈ సభ ఏర్పాటు విషయమై వేదికను గూర్చి మాట్లాడునపుడు యెరూషలేము ప్రార్థనా మందిరములో వేదిక ఏర్పాటు చేయమని బిషప్ డా॥ కె.జాన్‌పీటర్ చెప్పారని సభలో చెప్పారు. సభలు రెండు రోజులు సక్రమంగా జరుగునట్లు, అందరును దేవుని వాక్యం వినునట్లును ప్రభువు ఆయన నోట వెంట ఈ మాట పలికించినట్లు క్రైస్తవనాడు నమ్ముతుంది. ఎందుకనగా ఆ రెండురోజులు విశాఖలో వర్షాలు, అప్పట్లో విశాఖలో జరుగు సభలకు వర్షం వల్ల అంతరాయం ఏర్పడింది. కానీ ఈ సభలు మాత్రం బిషప్ డా॥ కె.జాన్‌పీటర్ యెరూషలేము ప్రార్థనామందిరంలో జరుపమని పలుకుట, ఆ పలుకును దేవుడు దీవించుట ఆశ్చర్యమే. ఏమాత్రం బహిరంగ ప్రదేశంలో పెట్టినా అంతరాయం కలిగుండేది. ఎటువంటి అంతరాయం లేకుండా మందిరంలో జరపమని ఆయన పలుకుట, ఆయన క్రీస్తుయేసు మనసుకు నిదర్శనం. వారి ప్రార్థనా జీవిత విజయానికి నిదర్శనం. రాబోవు దినాలలో బిషప్ డా॥ కె. జాన్‌పీటర్ ప్రసంగీకులుగా యుపిఎఫ్ వారి ఆధ్వర్యంలో విశాఖ, అనకాపల్లి, ఖరగ్‌పూర్, ప్రాంతాలలో జరగబోవువ సభలకై యుపిఎఫ్ వారు, వారి వలన సంపూర్ణ సహాయం పొందే కుటుంబాలవారు దేవుని ప్రార్థింపబద్ధులైయున్నారు.


ప్రభువు సంపూర్ణ సహాయం దయచేయునుగాక, ఆమెన్ (అట్లవునుగాక)

*




**విశాఖ, మధురవాడ, స్వతంత్రనగర్‌లో బిషప్ కె.జాన్‌పీటర్ ప్రారంభించిన జీసస్ క్రైస్ట్ ప్రార్థనామందిరం యొక్క విశేషాలు రాబోయే మీ అభిమాన 'క్రైస్తవనాడు'లో**

## అసాధ్యాలను సుసాధ్యం చేసిన ఒకే ఒక్కరు ...




వేపాడ ప్రార్థనామందిరం (పాస్టర్ జి.జాన్‌మార్కు)

(మొదటి పేజీ తరువాయి..)


ప్రతి ప్రాంతవాసులను గూర్చి ఆలోచిస్తూ వారికిని దగ్గరగానే ఉంటుంది. ఆయన, ఆయన నడిపింపులో ఉన్న యుపిఎఫ్ వారు క్రీస్తునందు చేస్తున్న ప్రతికార్యం సఫలమవుతుందంటే కారణం ప్రేమతో కూడిన వారి జీవన విధానం మరియు ప్రార్థనే కారణం.

**<u>'క్రైస్తవనాడు' స్పందన :</u>** నేటి దినాలలో క్రీస్తుకొరకు అటువంటి వారు ఎందరో అవసరం. ఇహమందు ధనవంతులైన క్రీస్తునందు సహోదరులైన వారందరూ బిషప్ డా॥ కె.జాన్‌పీటర్ లా చేస్తే క్రీస్తుసువార్త మరింత వేగిరమవుతుంది. కాపరులు, సేవకులు బలపడతారు. సేవ గొప్పగా జరుగుటకు ఆస్కారమేర్పడుతుంది. ప్రతివారును తామే స్థితిలో క్రీస్తును తెలుసుకున్నారో గుర్తించుకోవాలి. ఇప్పుడు ధనవంతులైన అనేకులు క్రీస్తునెరగనప్పుడు ఎలా ఉండేవారనే నిజాన్ని గుర్తెరగాలి. అపోస్తులుల ఔదార్యం జ్ఞాపకం చేసుకోవాలి. స్థిర చరాస్థులు అమ్మి అపోస్తులుల పాదాలయొద్ద ఆనాటి విశ్వాసులు పెడితే వారు వాటిని అక్కడున్న వారికి అక్కర కొలది పంచిరని చెప్పేవారిగానే ఉంటున్నామా? వారివలే పంచేవారిగా ఉంటున్నామా? మనకై మనం వేసుకోవాల్సిన ప్రశ్న ఇది. ప్రభువైన యేసుక్రీస్తు కూడా రొట్టెలను, చేపలను అడిగి అక్కడున్న వారి అక్కర తీర్చగా ఇంకను గంపెళ్ళలో మిగిలిపోయినట్లు బైబిలునందు చూస్తాం. వారు మనకు మాదిరి చూపారు. క్రీస్తు వారమనే చెప్పుకొనే మనలో కొందరు తరువాత తరం వారికి ఎటువంటి మాదిరి చూపుతున్నారనే విషయం వారికై వారు ఆలోచించుకోవాలి.

యేసుక్రీస్తు మనల్ని ప్రేమించి రక్షించేవారే అయినను ఆయన మాట చెప్పబడిన తరువాత ఆ మాట ప్రకారముగా మనకు తీర్పు తీర్చుటకును, అటువంటివారిని శిక్షించుటకును ఆయనకు అధికారమొస్తుంది. మాట చెప్పబడకముందు ఆయన ఏమీ చేయరు. ఆయన తనవారికి బయలు పరచిన తరువాతే ఏమైనా చేసేవారు. ఇహమందు ధనవంతులైన క్రైస్తవులు ఈ మాట చదివే ఉంటారు. కాబట్టి ప్రభువుచే ఎటువంటి శిక్ష పొందకుండునట్లు వారి జీవితాలను నిస్వార్థముగా ప్రభువు సేవలో గడపాలని 'క్రైస్తవనాడు' అభిప్రాయం. మీరు దేవునికిని సిరికిని దాసులుగా యుండనేరరు. (మత్తయి, 6 :24)




గాజువాక మందిరం (పాస్టర్ శామ్యూల్ జి.ప్రసాద్)






Printed & Published and Edited, Owned by Y.Kanaka Raju, 17-108, Sanjay Gandhi Colony, Hanumanthavaka Junction, Behind Durga Temple, Visakhapatnam-40, Andhrapradesh, Ph : 9849134647, Printed at Vinay Off-set Printers, Premasamajam Road, Dabagardens, Visakhapatnam-16